RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

మంగళవారం 10 సెప్టెంబర్ 2024

quicktodaynews.com



మొదటి పేజీ తరువాయి..

## తెలంగాణ త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ




ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. 'మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో ఫాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు.

## గ్రీన్ ఫార్మాసిటీ

చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సోమవారం సచివాలయంలో సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు.

పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని.. ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో ఓ÷ఔనీలీ కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి.

### చివరి బాధితుడి వరకు

## సాయం అందజేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిసలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆ÷-లనైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా ధృకృథంతో రూ.16,500 కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు చర్యల వల్ల 2,454 మందిని రక్షించామని తెలిపారు. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో ఆర్/బి, పంచాయితీరాజ్ విభాగాలకు సంబంధించి వేలాది కిలోమీటర్ల రహదారులు దెబ్బ తిన్నాయని, గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే తాత్కాలిక మరమత్తులు చేపట్టి కొన్ని రోడ్లను పునరుద్ధరించామని శాశ్వత ప్రతిపాదికన మరమత్తులు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## పీఏసీ ఛైర్మన్‌గా అరికపూడి గాంధీ

నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ శాసనసభ మొత్తంగా 3 ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతకు పీఏసీ ఛైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీకి ఆ పదవి కట్టబెట్టడం హాస్యాస్పదమన్నారు. అయితే.. పీఏసీ పదవి కోసం బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ నామినేషన్ వేసిన విషయం తెలిసిందే.

## రాజకీయ నేతలతో 16వ కేంద్ర ఆర్థిక సంఘం సమావేశం

జార్జ్ , డా. మనోజ్ పాండా, సౌమ్య కాంతి ఘోష్, సంఘం కార్యదర్శి రిత్విక్ పాండే ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల మేయర్లు ఛైర్మన్ లతో ముందుగా సమావేశమైంది. అనంతరం గ్రామపంచాయతీల మాజీ సర్పంచులు, జడ్పీటిసిలు, ఎంపీపీలతో, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సంఘ సభ్యులతో అధికారులతో సమావేశమైంది. వ్యాపార వాణిజ్య సంస్థలైన అలీఫ్, ఫిక్కీ, సి.ఐ.ఐ ప్రతినిధులతో సమావేశం జరిగింది. సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కేంద్ర ఆర్థిక సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సిరిసిల్ల రాజయ్య, టి రామ్మోహన్ రెడ్డి, బిజెపి పార్టీ నుండి ఈటల రాజేందర్, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి టి హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, సిపిఎం నుండి నంద్యాల నరసింహారెడ్డి, టిడిపి నుండి సామా భూపాల్ రెడ్డి, ఎన్ దుర్గాప్రసాద్, బీఎస్పీ నుండి జనత్ కుమార్, బి ఈశ్వర్, ఎంఐఎం పార్టీ నుండి అక్బరుద్దీన్ ఓవైసీ, సయ్యద్ అమీన్ జాఫ్రీ, అహ్మద్ బలాల, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి సుధాకర్, బుర్ర రేణు గౌడ్, అబ్బాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అలజడి రేపే కుట్ర

ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తన చార్జిషీట్‌లో తెలిపింది. బెంగళూరులోని బీజేపీ కార్యాలయంపై భారీ దాడికి ఎ÷-లాన్ చేసినట్లుగా గుర్తించారు. రామేశ్వరం కేఫ్ పేలుడు తర్వాత వీరి నెట్ వర్క్ మొత్తాన్ని ఔఎం చేదించింది. నలుగుర్ని అరెస్టు చేసింది. కేఫ్‌లో బాంబు పెట్టి వెళ్తున్న సమయంలో ఓ టెర్రరిస్టు మాస్క్ పెట్టుకుని టోపీ పెట్టుకుని ఉన్నాడు. తనను ఎవరూ గుర్తించకుండా ఆ పని చేశాడు. అయితే.. అత్యధునిక టెక్నాలజీ ఆ నిందితుడ్ని గుర్తించారు. అతనితో అసోసియేట్ అయిన మరో నలుగుర్ని గుర్తించి అరెస్టు చేశారు. వీరందర్నీ ఔఎం చట్టాల కింద అరెస్టు చేయడంతో ఇప్పుడల్లా బెయిల్ వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. వీరి నుంచి అదనపు సమాచారం రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. రామేశ్వరం కేఫ్ అంటే.. అత్యంత బిజీగా ఉండే హోటల్. చాలా పెద్ద ఎత్తున ప్రజలు కేఫ్ కు వస్తూంటారు. నిరంతరం బిజీగా ఉండే హోటల్ ను టెర్రరిస్టులు టా÷-గ్గ÷ట్ చేసుకున్నారు. సెక్యూరిటీ ల్యాప్స్ ఉండటంతో అనువుగా వాడుకున్నారు. ముగ్గురు తెర వెనుక ఉండి.. ఒకరు మాత్రమే గుర్తు పట్టకుండా వచ్చి అనుమానం రాకుండా బాంబు పెట్టి వెళ్లారు. అది టైమ్ బాంబుగా తర్వాత గుర్తించారు. ఈ ఘటనలో మొత్తం పది మంది తీవ్రంగా గాయపడ్డారు మొత్తంగా శోధన జరిగి నలుగుర్ని అరెస్టు చేసి చార్జిషీటు దాఖలు చేయడంతో.. దేశంలో మరిన్ని దాడులను విజయవంతంగా అడ్డుకున్నట్లయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

### ఢిల్లీ పీసీబీ అధికారి ఇంట్లో సోదాలు

దరఖాస్తు చేసుకున్నారు. దాంతో మధ్యవర్తుల ద్వారా ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ అరీఫ్ భారీగా నగదు డిమాండ్ చేశారు. దీంతో వివిధ సంస్థల యజమానులు.. సీబీఐను ఆశ్రయించారు. దాంతో రూ. 91,500 నగదు లంచంగా తీసుకున్న కేసులో ఆరీఫ్, కషలయ శరణ్ సింగ్‌తోపాటు అతడి కుమారుడిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.

## సీజేఐ అసహనం

మాట్లాడాలంటూ పేర్కొన్నారు. ముగ్గురు జడ్జీల ముందు మీరు మాట్లాడుతున్నారని, మీరేమి జనాలను ఉద్దేశించి మాట్లాడటం లేదని సీజే తెలిపారు. సీజే వార్నింగ్‌తో లాయర్ క్షమాపణలు చెప్పారు. వచ్చే మంగళవారం లోపు వైద్యురాలి హత్యాచారం కేసుపై కొత్త రిపోర్టును సమర్పించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## జీఎస్టీ నిర్ణయం వాయిదా

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో భేటీ అయిన 54వ జీఎస్టీ మండలి.. ఈ అంశంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే భేటీలో క్యాన్సర్ ఔషధాలపై, స్నాక్స్‌పై జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం వెలువడింది. కౌన్సిల్ సమావేశం అనంతరం సమావేశం వివరాలను విలేకరుల సమావేశంలో మంత్రి వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్న వేళ ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబెట్టంది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనిపై నవంబర్‌లో జరిగే భేటీలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ రేటును 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి జీఎస్టీని తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చి తర్వాత జీఎస్టీ పరిహార సెస్సు కొనసాగించాలా? వద్దా? అనే అంశంపైనా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ హర్షం

తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కీలక తీర్పు వెలువరించింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై భారాస సానుకూలంగా స్పందించింది. ఈ తీర్పుతో ఇక ఉప ఎన్నికలు ఖాయమని పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖామన్నారు. పార్టీ మారిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని, మొదటి నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు.

## ఢీ కొట్టించే కుట్ర

బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించారు. ఈ ఘటనలో కుట్రకోణం ఉందని తెలిపారు. డ్యాంను ఢీకొన్న బోట్లు వైసీపీ నేతలు, కార్యకర్తలవేనని నిర్ధారించారు. వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరుల బోట్లుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్, ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు. బోట్ల రిజిస్ట్రేషన్ల నెంబర్ల ద్వారా వాటి యజమానులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లను ఉషాద్రి, కర్రి నరహింహా స్వామి, గూడూరు నాగమల్లీశ్వరిలకు చెందినవిగా గుర్తించారు. ఉషాద్రికి చెందిన 3 బోట్లను కలిపి కట్టడం వెనుకు కుట్ర కోణం దాగి ఉన్నట్లు చెప్పారు. సాధారణంగా మూడింటిని కలిపి కట్టరని.. వాటికి ఇనుప చైన్ల లంగరు వేయకుండా ప్లాస్టిక్ తాళ్లతో కట్టేసినట్లు పేర్కొన్నారు. తమ బోట్లతో పాటు సమీపంలోని మరో రెండింటిని కూడా కొట్టుకెళ్లేలా కుట్ర చేశారని నివేదికలో తెలిపారు. ఈ నెల 2న తెల్లవారుజామున 3 గంటల సమయంలో 5 బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొట్టినట్లు నివేదికలో పేర్కొన్నారు. అవి గేట్లకు ఉండే కౌంటర్ వెయిట్లకు కాకుండా బ్యారేజీ పిల్లర్లను బలంగా తాకితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని చెప్పారు. రామ్మోహన్, ఉషాద్రిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 2న ప్రకాశం బ్యారేజీకి 11.42 లక్షల క్యూసెక్కుల మేర వరద వచ్చి చేరింది. అదే రోజున వేకువజామున 3 గంటల సమయంలో ఎగువ నుంచి పడవలు కొట్టుకొచ్చి.. 67,68, 69 గేట్లను ఢీకొట్టాయి. వీటిలో ఒకటి ప్రవాహ ఉద్ధృతికి కొట్టుకుపోయింది. మరొకటి జాడ కనిపించలేదు. మిగిలిన వాటి వల్ల 2 గేట్లు దెబ్బతిన్నాయి. అయితే, దీనిపై కుట్ర కోణం ఉందనే అనుమానాలు వ్యక్తం కావడంతో ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకేసారి 4 బోట్లు రావడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని చెప్పారు.

## శాశ్వత పరిష్కారం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారని ఆయన అన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని పవన్ చెప్పుకొచ్చారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## చంద్రబాబు అరెస్ట్ రోజు బ్లాక్‌డే

జగన్ రెడ్డి ఒక టెర్రరిస్ట్‌లా గత ఐదేళ్లు ఏపీని పరిపాలించారని విమర్శలు చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఎవరికీ నిద్రలేదని ఆరోపించారు. సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నట్లుగా వ్యవహరించారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు. అక్రమంగా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. రూ.3000 వేల కోట్ల మోసం అంటూ.. 30 పైసలు కూడా బయట పెట్టలేకపోయారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మాన ప్రాణాలనైనా తీస్తారని ఆరోపించారు. నాడు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చుట్టంలా వాడుకున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

ముంచెత్తుతుండడంతో విజయవాడ నుంచి హోంమంత్రి అనిత బయలుదేరి వెళ్లారు. కోస్తాంధ్రలోను అతి భారీ వర్షాలున్నాయన్న వాతావరణ శాఖ సమాచరం నేపథ్యంలో రాబోయే 72 గంటలు జాగ్రత్తగా ఉండాలని హోం మంత్రి సూచించారు. వంశధార, నాగావళి, బహుదా పరివాహక ప్రాంతాల ప్రజల మొబైళ్లకు ఎప్పటికప్పుడు అలెర్ట్ సందేశాలు పంపి అప్రమత్తం చేయాలని ఆదేశించారు. గోపాలపట్నం, కంచరపాలెం, అరకులోయ పరిసర ప్రాంతాలలో కొండ చరియలు విరిగిపడిన ఘటనలపై హోంమంత్రి విచారం వ్యక్తం చేశారు. జ్ఞానాపురం ఎర్రిగెడ్డ, అల్లూరి జిల్లా మత్స్యగెడ్డల ఉగ్రరూపంపై ఎప్పటికప్పుడు వివరాలందించాలని ఆదేశించారు. ముంపు బారిన పడే అవకాశమున్న ప్రాంతాలలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

## 95శాతం విద్యుత్ పునరుద్ధరణ

విద్యుత్ పునరుద్ధరణ సవాళ్లను ప్రజలకు వివరించారు. విజయవాడ పరిసరాల్లో మరో 5 శాతం విద్యుత్ పునరుద్ధరించాల్సి ఉందని, మంగళవారం నాటికి విద్యుత్ సమస్య పరిష్కారం అవుతుందని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

మంగళవారం 10 సెప్టెంబర్ 2024

quicktodaynews.com



### వరద బాధితులపై

# చేయి చేసుకున్న వీఆర్వో

### జయలక్ష్మి తీరుపై ప్రభుత్వం సీరియస్

### విధుల నుంచి తప్పించిన కృష్ణా జిల్లా కలెక్టర్

**విజయవాడ, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** వరద బాధితులపై చేయి చేసుకున్న వీఆర్వో జయలక్ష్మి తీరుపై ప్రభుత్వం సీరియస్ అయింది. వీఆర్వోను విధుల నుంచి తప్పిస్తున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ సృజన వెల్లడించారు. ఆమెకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. బాధితులతో సంయమనంగా వ్యవహరించాలని ఇప్పటికే చంద్రబాబు అధికారులకు సూచించారు. బాధల్లో ఉన్న బాధితులు ఓ మాట అన్నా.. ఓపిగ్గా సమాధానం చెప్పాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అయినా పలువురు ఉద్యోగుల తీరు మారట్లేదు. దీంతో అలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠిన వ్యవహరిస్తోంది. మంచినీరు, ఆహారం తమ వీధిలోకి అందలేదని విజయవాడలో వరద బాధితులు ప్రశ్నించినందుకు వీఆర్వో జయలక్ష్మి ఒకరి చెంప పగలగొట్టారు. అక్కడితో ఆగకుండా పోలీసులు ముందే బాధితుడిని దుర్భాషలాడారు. నన్నే ప్రశ్నిస్తావా?అంటూ బాధితులపైనే అధికారులకు ఫిర్యాదు చేశారు. భోజనాలు, మంచినీరు అందటం లేదని ప్రశ్నించినందుకు ఇలా ఓ వీఆర్వో, వరద బాధితులపై చేయి చేసుకోవడం వివాదానికి దారి తీసింది. ఆమె వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఉన్నతాధికారులు ఆమెపై చర్యలు తీసుకున్నారు.

## అక్రమ నిర్మాణాల అనుమతులపై కేసులు

### అధికారుల ముందస్తు బెయిల్ ప్రయత్నాలు

**హైదరాబాద్, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** అక్రమ నిర్మాణాల అనుమతులకు సంబంధించి పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత సందర్భంగా ఈ అక్రమ అనుమతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా ఫిర్యాదు మేరకు అధికారులపై సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేశారు. చందానగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఉద్యోగులపై ఈమేరకు చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేసుల నమోదుతో ప్రభుత్వ అధికారులు తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, లాండ్ అండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఎ÷–లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును ఆర్థిక విభాగం పోలీసులు కోరారు.

### మద్యం మత్తులో

## మున్నేరులో దూకిన యువకులు

### ఒకరు గల్లంతు..ఒకరు ఒడ్డుకు చేరిక

**విజయవాడ, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మద్యం మత్తులో ఇద్దరు యువకులు మున్నేరు వరదలో దూకారు. వీరిలో ఒకరు క్షేమంగా ఒడ్డుకు చేరగా.. మరొకరు వరదలో గల్లంతయ్యారు. నందిగామకు చెందిన మాడుగుల చంటి, మరొకరు మద్యం తాగి.. పందెం వేసుకున్నారు. పందెంలో భాగంగా మున్నేరు వంతెన వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరదలో దూకారు. ఈ ఘటనలో చంటి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. బోటును రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.

## సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించండి

### సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు. ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందన్నారు. హైదరాబాద్‌కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టర్మినల్ కేంద్రం కానుందన్నారు. దక్షిణమధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈ రైల్వే స్టేషన్‌ను అంకితం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అయితే రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉన్నాయని గుర్తు చేశారు. రేత్గి÷ల్ బస్ స్టేషన్, ఆల్ఫా హోటల్ మధ్యనున్న రోడ్డు ఇరుకుగా ఉన్న కారణంగా.. రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో చొరవచూపాలని ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ఈ సహకారం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన సీపీ ఆనంద్



**హైదరాబాద్, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన సివి ఆనంద్ సిఎం రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కలిశారు. బాధ్యతలు తీసుకునేముందు కలియడం విశేషం. ఇటీవలే ఆయన కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇంతకాలం ఎసిబి డిజిగా ఉన్నారు. గతంలోనూ హైదరాబాద్ సిపిగా పని చేశారు.

## బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ బాధ్యతలు

**హైదరాబాద్, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** బీసీ కమిషన్ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ బాధ్యతలు తీసుకున్నారు. అలాగే సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ పదవీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన, వీ హనుమంత రావు, బీసీ కమిషన్ అధికారులు హాజరయ్యారు. వీరిని మంత్రి తదితరులు అభినందిచారు.

# వరదబాధితులకు చిన్నారుల అండ

### 31 వేలు సేకరించి అందచేత

### విద్యార్థుల చేయూతకు చలించిన చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. ఎటు చూసినా హృదయ విదారక దృశ్యాలే. వరద బాధితులను ఆదుకోవడానికి సినీ, రాజకీయ.. పలు రంగాలకు చెందిన ప్రముఖులు ముందుకొచ్చి.. తమ వంతుగా విరాళాలు ప్రకటించారు. ఇందులో కొందరు నేరుగా సీఎం సహాయ నిధికి ట్రాన్స్‌ఫర్ చేయగా.. మరికొందరు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కులు అందజేశారు. ఇలా సామాన్యుల నుంచి సెలబ్రిటీ వరకూ విరాళాలు ప్రకటిస్తూ పెద్ద మనసు చాటుకున్నారు. అయితే.. తాజాగా ఓ మారుమూల గ్రామంలోని స్కూల్ చిన్నారులు.. వరద బాధితుల కోసం మేము సైతం అంటూ ముందుకొచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే చిట్టి చేతులతో పెద్ద సాయమే చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ వేదికగా షేర్ చేసిన సీఎం చంద్రబాబు ఎమోషనల్ అయ్యారు. ఓ మారుమూల గ్రామంలో స్కూల్ చిన్నారుల పెద్ద మనసు చూసి సీఎం చలించిపోయారు. ఈ వీడియో నిజంగా తన విషయంలో ఈ రోజును గొప్పగా మార్చింది అంటూ ఎక్స్ వేదికగా చంద్రబాబు ట్వీట్ చేశారు. పూర్తి వివరాల్లోకెళితే.. ' పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం, పడమర విప్పర్రు గ్రామంలోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన ఈ చిన్నారులు పెద్ద వాళ్లకు కూడా ఆదర్శంగా నిలిచారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చి.. అసాధారణ కరుణను ప్రదర్శించారు. మొత్తం 31 వేల రూపాయలు సేకరించి అందించడం నిజంగా చాలా గ్రేట్. విద్యార్థుల్లో ఇలాంటి ఉదాత్తమైన విలువలను పెంపొందించడం పట్ల స్కూలు యాజమాన్యాన్ని అభినందిస్తున్నాను.అవసరం ఉన్న వారి పట్ల శ్రద్ధ వహించడం సాయం చేయడాన్ని వారికి బోధించడం చాలా గొప్ప విషయం. ఈ విలువలను విద్యార్థులు పాటించేలా చూసిన పాఠశాల యాజమాన్యాన్ని నేను అభినందిస్తున్నాను. ఇటువంటి సంఘటనలు మానవత్వంపై మన విశ్వాసాన్ని పునరుద్ధరిస్తాయి. దయగల, బాధ్యతగల పౌరుల నేతృత్వంలోని మంచి భవిష్యత్తును ఇలాంటి సంఘటనలు వాగ్దానం చేస్తాయి ' అని ట్విట్టర్‌లో చంద్రబాబు అభినందించారు.

# వచ్చే నెలలో హరియాణా అసెంబ్లీ ఎన్నికలు

### కాంగ్రెస్‌తో పొత్తు లేదని తేల్చిన ఆప్ పార్టీ చీఫ్ సుశీల్

### ఒంటరిగానే పోటీ చేస్తామని ఆప్ ప్రకటన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్9:** వచ్చే నెలలో జరుగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టత ఇచ్చింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పొట్టుకోవడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతామని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. సోమవారం మధ్యాహ్నం హరియాణా ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ చీఫ్ సుశీల్ గుప్తా విలేకర్లతో మాట్లాడుతూ.. పొత్తు విషయాలను వెల్లడించారు. బలమైన కాంగ్రెస్‌తో కలిసి పొత్తు పెట్టుకోని అసెంబ్లీ ఎన్నికల్లో వెళ్లాలని తాము వేచి చూశామన్నారు. ఆ క్రమంలో తాము సహనంతో వేచి చూశామని చెప్పారు. అనంతరం తమ పార్టీ అభ్యర్థులతో జాబితాను విడుదల చేసేందుకు సిద్ధమయ్యామని వివరించారు. అయితే తాము జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్నామన్న విషయం మరవరాదని ఈ సందర్భంగా సుశీల్ గుప్తా పేర్కొన్నారు. ఆ కొద్ది సేపటికే 20 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ఆప్ విడుదల చేసింది. మరికొన్ని గంటల్లో మిగిలిన అభ్యర్థుల జాబితాను సైతం ప్రకటిస్తామని పార్టీ స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీని గద్దె దించేందుకు కాంగ్రెస్, ఆప్ పొత్తు పెట్టుకోంటాయని ఓ ప్రచారం అయితే బలంగానే సాగింది. ఆ క్రమంలో ఇరు పార్టీలు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపాయి. కానీ సీట్ల సర్దుబాటులో ఈ రెండు పార్టీలు ఏకభిప్రాయానికి రాలేకపోయాయనే ఓ చర్చ సైతం సాగుతుంది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో పలు సీట్ల కోసం ఆప్ పట్టు పట్టగా.. అందుకు కాంగ్రెస్ పార్టీ ససేమిరా అందని సమాచారం. దీంతో మీకు మీరే.. మాకు మేమే అన్నట్లుగా ఈ రెండు పార్టీల వైఖరి స్పష్టమైంది. ఇక హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ వేసేందుకు తుది గడువు సెప్టెంబర్ 12వ తేదీ సాయంత్రంతో ముగియనుంది. అలాగే ఇటీవల సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హరియాణాలో కాంగ్రెస్, ఆప్ పార్టీలు కలిసి మొత్తం 10 స్థానాల్లో పోటీ చేశాయి. 9 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలపగా.. ఆప్ పార్టీ ఒక్క స్థానంలో అభ్యర్థిని బరిలో దింపింది. కాంగ్రెస్ పార్టీ 5 ఎంపీ స్థానాలను గెలుచుకోగా.. ఆప్ పార్టీ మాత్రం ఒక్క స్థానంలో పోటీ చేసి.. ఆ స్థానంలో సైతం ఓటమి పాలైంది. దీంతో హరియాణాలో ఆప్ పార్టీ ప్రభావం చాలా బలహీనంగా ఉందని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందులో భాగంగానే ఆప్‌తో పొత్తుపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

### పార్టీ మారిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి

### కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము భాగస్వాములం కాము

### సిపిఐ కార్యదర్శి కూనంనేని సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుహైకోర్టు తీర్పుపై ఆయన స్పందించారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేయకుండా పార్టీ మారితే ప్రజలను మోసం చేసినట్లుగా భావించాన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావు ఉండకూడదన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామికులపై ఉందన్నారు. ఇకపోతే ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదంటూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ మాత్రమే చేశామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వాళ్ళమని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపొద్దని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయాలన్నారు. జాతీయ విపత్తు కింద తెలంగాణకు కేంద్రం 6వేల కోట్లు ఇవ్వాలని... కానీ తమ అంచనా ప్రకారం 10,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లకి, పంట నష్టానికి రూ.10వేలు సరిపోవన్నారు. నష్టపోయిన దానిలో కనీసం సగం అయిన ఇవ్వాలన్నారు. మావోయిస్టులు ఏమైనా రాక్షసులా? నక్సల్‌పై అమిత్ షాకు ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. మావోయిస్టుల విషయంలో కేంద్రం మాయలో పడి రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేయకూడదని హితవుపలికారు. సెప్టెంబర్ 11నుంచి 17వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతామన్నారు. సెప్టెంబర్ 21వ తేదిన భారీ బహిరంగ సభ ఉంటుందని కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.

## హైదరాబాద్-నాగపూర్ మధ్యన వందే భారత్

### 15న ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ గడ్డ నుంచి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పరుగులు పెట్టనుంది. సికింద్రాబాద్ –నాగ్‌పుర్ స్టేషన్ల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైలు సర్వీసులందించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్ రైలును వర్చువల్‌గా ప్రారంభిస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోమవారం అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి పలు ప్రాంతాలకు నాలుగు వందే భారత్ రైళ్లు సేవలందిస్తుండగా.. ఐదో రైలు ఈ నెల 15నుంచి పరుగులు పెట్టబోతోందన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు నగరాల మధ్య 578 కి.మీల దూరాన్ని కేవలం ఏడు గంటల 15 నిమిషాల్లోనే పూర్తి చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకారం.. ఈ రైలు నాగ్‌పుర్‌లో ఉదయం 5 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 12.15గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. తిరిగి మధ్యాహ్నం 1 గంటకు సికింద్రాబాద్‌లో బయల్దేరి.. రాత్రి 8.20గంటలకు నాగ్‌పుర్ చేరుకుంటుందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాజీపేట, రామగుండం, బల్లార్షా, చంద్రాపుర్, సేవాగ్రామ్ స్టేషన్లలో ఈ రైలు ఆగుతుందని తెలిపారు.

### అరికెపూడి నియామకంపై

## ఎందుకు విమర్శలు?

### హరీష్ రావు తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే రామ్మోహన్


**హైదరాబాద్, సెప్టెంబర్9 (క్విక్ టుడే న్యూస్):** పీఏసీ చైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని అసెంబ్లీ స్పీకర్ నియమించారు. అయితే విషయంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. హరీష్‌రావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లు హరీష్ రావు వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శలు చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో రామ్మోహన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ చేసిన ఫిరాయింపులను గుర్తు చేసుకుంటే మంచిదని అన్నారు.పార్టీ ఫిరాయింపులు, కమిటీల ఏర్పాటు అంశంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే హక్కే లేదని అన్నారు. 16 వ ఆర్థిక సంఘం ముందు తమ ప్రభుత్వ ఆలోచనలు ఉంచామని వివరించారు. బీజేపీ పాలిత ప్రాంతాలకు అధిక నిధులు ఇస్తున్నారని చెప్పారు. బీజేపీ నిధుల విడుదల అంశాలపై వివక్ష చూపిస్తోందని మండిపడ్డారు. తెలంగాణకు గత ఏడాది రావాల్సిన రూ. 10 వేల కోట్లలో రూ. 6 వేల కోట్లు కోత విధించారని ఆరోపించారు. పనుల్లో 42 శాతం ఇస్తాయని 30 శాతం మాత్రమే ఇస్తూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నో సార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారని గుర్తుచేశారు. ఉపాధి హామీ కూలీలు కష్టాలు పడుతున్నారని చెప్పారు. విపత్తు సమయంలో ఆర్థిక సహాయం కేంద్రం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశామని అన్నారు. తెలంగాణకు రావాల్సిన సహాయం సరైన సమయానికి రావడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోవాలని హామీ ఇచ్చారు. ఎన్‌హెచ్ఎం కింద మనకు నిధులు తక్కువ వస్తున్నాయని చెప్పారు. పర్ఫార్మెన్స్ బాగున్నా రాష్ట్రాలకు ఎక్కువ నిధులు ఇవ్వాలని అన్నారు. నిధుల విడుదలలో నేషనల్ ఫైనాన్స్ కమిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వ కమిషన్ సభ్యులను బాగస్వాములు చేయాలని కోరారు. పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## గణేశ్ నిమజ్జనంలో అపశృతి

### వేర్వేరు చోట్ల ముగ్గురు దుర్మరణం

**కడప,సెప్టెంబర్ 9 (క్విక్ టుడే న్యూస్):** దేశంలో అన్ని పండగల కన్నా గణెళిష్ చతుర్థిని అందరూ చాలా ఇష్టంగా జరుపుకుంటారు. నవరాత్రుల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు ఎంతో హడావిడిగా ఉంటుంది. ఈ పండుగ వేళ కొన్ని ప్రాంతాల్లో అపశృతి చోటుచేసుకుని.. కొన్ని కుటుంబాలకు తీరని శోకం మిగులుతోంది. తాజాగా కొన్ని ప్రాంతాల్లో అపశృతి చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా పెద్దమండెం మండలం పాపేపల్లి వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. వినాయకుడి నిమజ్జనానికి వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందగా.. 10 మంది తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. కడప జిల్లా చక్రాయపేట మండలంలో విషాదం చోటుచేసుకుంది. నెరసుప్లలె క్రాస్ రోడ్డు వద్ద ట్రాక్టర్ కిందపడి ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆంజనేయపురం గ్రామానికి చెందిన గౌతం అనే యువకుడు మృతి మృతి చెందాడు. వినాయక నిమర్జనం అనంతరం ఇంటికి వస్తుండగా ఈ ఘటన జరిగింది.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
మంగళవారం 10 సెప్టెంబర్ 2024

# రజనీకాంత్‌పై విఘ్నేష్ లైవ్ ఫాడ్‌కాస్ట్

## గిన్నిస్ రికార్డులో 50 గంటల నిర్విరామ ప్రదర్శన

సినీ పరిశ్రమలో రజనీకాంత్‌కు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. తన నటన, స్టైల్‌తో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఈ సూపర్ స్టార్‌పై ఉన్న అభిమానాన్ని ఓ నటుడు వినూత్నరీతిలో చాటి గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. అతడి అభిమానానికి ఫిదా అయిన రజనీకాంత్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక మెసేజ్ పంపారు. నటుడు విఘ్నేశ్ చిత్ర పరిశ్రమకు చెందిన దర్శకులు, నటులు, రజనీ వీరాభిమానులతో లైవ్ పాడ్‌కాస్ట్ నిర్వహించారు. నిర్విరామంగా 50 గంటల పాటు తలైవాకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు. సెప్టెంబర్ 6న ప్రారంభమైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8 సాయంత్రం 8 గంటల వరకు సాగింది. 50 గంటల లైవ్ చేసినందుకు విఘ్నేశ్‌ను అభినందిస్తూ దర్శకుడు శశికుమార్ గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న రజనీకాంత్.. విఘ్నేశ్‌కు ప్రత్యేకంగా వాయిస్ నోట్ పంపారు. 'విఘ్నేశ్ మిమ్మల్ని ఎలా ప్రశంసించాలో నాకు అర్థం కావట్లేదు. మీ అభిమానానికి మాటలు రావడం లేదు. 50 గంటలు ఇంటర్వ్యూ చేశారంటే చిన్న విషయం కాదు. హ్యాట్సాఫ్ టు యూ. మీ అభిమానానికి ప్రతిఫలంగా నేనేం ఇవ్వాలో తెలియట్లేదు. ఎప్పటికీ మీరు నా హృదయంలో ఉంటారు. లవ్ యూ' అంటూ రజనీ ఆనందం వ్యక్తంచేశారు. సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తలైవా వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. టి.జి.జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వెట్టయాన్'లో నటించారు. తెలుగులో 'వేటగాడు' పేరుతో ఇది అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ'లో చేస్తున్నారు. ఇందులో దేవా పాత్రలో కనిపించ నున్నారు. నాగార్జున.. సైమన్‌గా, కలీషాగా ఉపేంద్ర నటిస్తున్నారు. సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నంలో కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు.



# రిలేషన్‌షిప్‌లో రెండు బ్రేకప్స్

## నటి తమన్నా స్వానుభవం

రిలేషన్‌షిప్‌లో తాను కూడా కొన్ని చేదు అనుభవాలు ఎదుర్కొన్నానని నటి తమన్నా చెప్పారు. టీనేజ్‌లోనే తొలిసారి ప్రేమలో పడ్డానని.. కొన్ని కారణాలతో అది వర్కౌట్ కాలేదని తెలిపారు. తన జీవితంలో రెండు బ్రేకప్స్ ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకూ రెండుసార్లు నా హృదయం ముక్కలైంది. ఆ సమయంలో నాకెంతో బాధగా అనిపించింది. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదుర్కొన్నాను. ఒక వ్యక్తి కోసం నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని.. కొత్త విషయాలు అన్వేషించాలనేది నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలవలేదు. ఆ తర్వాత మరో వ్యక్తితో కొంతకాలం రిలేషన్‌లో ఉన్నా. అయితే.. అతడు నాకు సెట్ కాడనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తితో బంధాన్ని కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమైంది. అలా అది కూడా ముగిసిపోయిందని తమన్నా తెలిపారు. రాజమౌళితో వర్క్ చేయడంపై స్పందిస్తూ.. బాహుబలి' కోసం నేను రాజమౌళితో కలిసి పని చేశాను. అద్భుతమైన వ్యక్తి. కమర్షియల్ చిత్రాల్లోనూ భావోద్వేగాలను కీలకంగా చూపిస్తారు. మూగజీవాలు-మనుషుల మధ్య ఉండే ఎమోషన్స్‌నూ చక్కగా తెరపైకి తీసుకువస్తారు. కథ చెప్పే విధానం బాగుంటుంది. ఆయన ప్రీ ప్రొడక్షన్ మరో స్థాయిలో ఉంటుంది. సీన్ ఏదైనా సరే.. నటీనటుల కంటే ముందు ఆయనే రిహార్సల్స్ చేస్తారు. 'బహుబలి'లో కొన్ని సన్నివేశాల్లో నేను విల్లు పట్టుకుని కనిపిస్తా. ఆ సీన్స్‌లో ఎలా యాక్ట్ చేయాలో ఆయనే నాకు వివరించి చెప్పారని తెలిపారు. దక్షిణాది చిత్రాల్లో ఎక్కువగా ఎమోషన్స్ ఉంటాయని.. భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు సినిమా కథలు రాస్తారన్నారు. అనుకున్న కథను పూర్తిస్థాయిలో స్క్రీన్‌పైకి తీసుకు వచ్చేందుకు కష్టపడతారని కొనియాడారు. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నారు తమన్నా. 'స్త్రీ 2'లో స్పెషల్ సాంగ్ చేశారు. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న 'ఓదెల 2' చిత్రీకరణ దశలో ఉంది. తమన్నా కొంతకాలంగా విజయ్ వర్మతో రిలేషన్‌లో షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. 'లస్ట్ స్టోరీస్' సమయంలో తమ మధ్య రిలేషన్ మొదలైందని ఇప్పటికే ఈ జంట పలు సందర్భాల్లో తెలియజేసింది.




# యాక్షన్ డ్రామాగా దేవర మూవీ

## సందీప్ వంగాతో ఎన్టీఆర్ తదుపరి చిత్రంపై ర్యూమర్స్

ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర'లోని పాట విడుదలైన దగ్గర నుంచి రోజూ హీరో ఎన్టీఆర్ పేరు టాప్‌లో కొనసాగుతోంది. తాజాగా 'దేవర' ట్రైలర్ రిలీజ్ అప్‌డేట్ పంచుకోవడం, ఎన్టీఆర్ ప్రమోషన్స్ కోసం ముంబయి వెళ్లడం, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాను కలవడం.. ఇలాంటి విశేషాలతో నేడు యంగ్ టైగర్ పేరు మీద పోస్ట్‌లు తెగ షేర్ అవుతున్నాయి. ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న చిత్రం 'దేవర'. సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ ముంబయి వెళ్లారు. అక్కడ అభిమానులతో కలిసి సందడి చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు ఎక్స్‌లో షేర్ అవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ చిత్రం ట్రైలర్ రేపు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సెప్టెంబర్ 10 సాయంత్రం 5.04 గంటలకు దీన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. అందులో ఎన్టీఆర్ పవర్‌ఫుల్‌లో కనిపిస్తున్నారు. కత్తి పట్టుకొని సముద్రంలో నడుస్తున్నట్లు చూపించారు. మూవీ యూనిట్ కొత్త పోస్టర్ రిలీజ్ చేయడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ముంబయి వెళ్లిన ఎన్టీఆర్ అక్కడ స్టార్ దర్శకుడు సందీప్ వంగాను కలిశారు. ఈఫొటో బయటకు వచ్చిన దగ్గర నుంచి రకరకాల చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సందీప్ వంగా 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. దీని తర్వాత ఎన్టీఆర్‌తో సినిమా తీసే అవకాశం ఉందని కొందరు చర్చించుకుంటున్నారు. మరికొందరు మాత్రం 'దేవర ప్రమోషన్ భాగంగా సందీప్ వంగా ఈ టీమ్‌ను ఇంటర్వ్యూ చేస్తారని అనుకుంటున్నారు. ఎన్టీఆర్- సందీప్‌ల ఫొటో మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. 'దేవర' టీమ్ ఇటీవల మూడో పాటను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. 'కొరమీనా నిన్ను కోసుకుంటా ఇయ్యాల... పొయిమీన మరిగిందె మస్సాలా...' అంటూ మొదలయ్యే ఈ పాటని రామజోగయ్య శాస్త్రి రచించగా, అనిరుధ్ రవిచందర్ స్వరపరిచారు. ఈ పాటలో ఎన్టీఆర్ డ్యాన్స్, జాన్వీ కపూర్ అందం, ఆ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని టాప్‌లో కొనసాగుతోంది. సెప్టెంబర్ 27న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. కొన్ని గంటల్లోనే 8లక్షలకు పైగా టికెట్స్ అమ్ముడయ్యాయి.

# విడాకులు తీసుకుంటున్నా.. : జయం రవి



నటుడు జయం రవి సంచలన ప్రకటన చేశారు. 15 ఏళ్ల వివాహ బంధానికి ఆయన స్వస్తి పలికారు. భార్యతో విడాకులు తీసుకున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా రవి తన భార్య ఆర్తితో విడాకులు తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ విషయాన్ని వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఇద్దరం ఇష్టపూర్వకంగానే విడాకులు తీసుకుంటున్నట్లు రవి నోట్‌లో తెలిపారు. జీవితం ఎన్నో అధ్యాయాల తో నిండిన ప్రయాణం. ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. మీలో చాలామంది నన్ను ఆదరించి నాకు మద్దతుగా నిలిచారు. అందుకే నేనెప్పుడు నా అభిమానులతో పారదర్శకంగా, నిజాయతీగా ఉంటాను. నేడు మీ అందరితో ఓ వ్యక్తిగత విషయాన్ని పంచుకుంటున్నా. ఈ విషయాన్ని భారమైన హృదయంతో మీకు చెప్పాల్సి వస్తోంది. ఎన్నో ఆలోచనలు, చర్చల తర్వాత నేను, నా భార్య ఆర్తి విడాకులు తీసుకోవాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. తొందరపాటుతో ఈ నిర్ణయం తీసుకోలేదు. ఇది పూర్తిగా మా వ్యక్తిగత విషయం. సినిమాల్లో నటిస్తూనే ఉంటాను. మీ అందరికీ వినోదాన్ని పంచడం కోసం కష్టపడతాను. ఎప్పటికీ మీ జయం రవిగా మీ గుండెల్లో ఉంటా. ఎప్పటికీ ఇలానే సపోర్ట్ అందిస్తారని ఆశిస్తున్నా' అని జయం రవి పేర్కొన్నారు.

# సుధీర్ బాబు.. మా నాన్న సూపర్ హీరో'

ఈ ఏడాది హరోంహర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్‌బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఇప్పటికే ఫాదర్స్ డేసందర్భంగా రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ షేర్ చేశారు. చేతక్ బండిపై కూరగాయలు తీసుకెళు న్న సుధీర్ బాబు, స్కూల్‌కెళ్తున్న చిన్నారికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లూసర్' వెబ్‌సిరీస్ ఫేం అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్, సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీలో సాయిచంద్, షాయాజీషిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జై క్రిష్ సంగీతం అందిస్తుండగా..సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.




**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com